సాక్షి 24|7
అనంతపురం
బుధవారం 3-1-2018

చైతన్య బావుటా



నాటకరంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాలు అనంతపురంలో మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. ప్రజానాట్యమండలి కళాకారుల ఆటపాటలతో ఆహూతులు మైమరచిపోయారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన సినీనటులు ఎల్బీ శ్రీరామ్, మాదాల రవి నాటకరంగానికి బళ్లారి రాఘవ చేసిన సేవలను కొనియాడారు.

2లో▸



అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాలకు హాజరైన కళాకారులు (ఇన్‌సెట్) ప్రజానాట్యమండలి కళాకారిణి నృత్యం



ఈ చిత్రంలో ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరిని ప్రశ్నిస్తున్న వ్యక్తి పేరు హనుమన్న. కళ్యాణదుర్గం మండల పరిధిలోని గోళ్ల గ్రామ నాలుగో వార్డు సభ్యుడు. పైగా టీడీపీ మద్దతు దారుడు. ప్రభుత్వ పథకాలేవీ ప్రజలకు అందడం లేదని, తాను వార్డు సభ్యునిగా ఉన్నా...తన తల్లి లక్ష్మక్కకు 9 నెలలుగా రేషన్ సరుకులు ఇవ్వడం లేదని 'జన్మభూమి -మా ఊరు' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే ఉన్నంను ఇదిగో ఇలా జనం మధ్యలోకి లాగాడు.

నిరసనాగ్రహం

టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న ఐదో విడత 'జన్మభూమి – మా ఊరు' కార్యక్రమం తొలిరోజు నిరసనల హోరుతో రసాభాసగా మారింది. జిల్లా వ్యాప్తంగా జనం వివిధ సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీశారు. కార్యక్రమాన్ని బహిష్కరించి రోడ్డుపై బైఠాయించి తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ప్రతిపక్షాలు, ప్రజలను గదమాయించి...బెదిరించి సభలనుంచి గెంటివేసిన టీడీపీ నేతలు... సొంత పార్టీ నేతలే నిరసన స్వరం వినిపించడంతో సర్దిచెప్పుకోలేక సతమతమయ్యారు. రాయదుర్గంలో మంత్రి కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే ఉన్నంలకు నిరసన సెగ తాకగా... కదిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చాంద్‌బాషాకు తీవ్ర అవమానం ఎదురైంది. స్థానిక టీడీపీ ఇన్‌చార్జి కందికుంట అన్నీతానై వ్యవహరించి ఎమ్మెల్యేను డమ్మీ చేశాడు. ఇక రాయదుర్గంలో టీడీపీ నేతల అవినీతిని ప్రశ్నించిన ఓ సామాన్యుడిని అధికార పార్టీ నేతలు పోలీసు స్టేషన్‌కు పిలిపించి హెచ్చరించి పంపారు.



అధికారులను అడ్డుకున్న బసప్పగారిపల్లి గ్రామస్తులు

7లో▸

తిట్టినా.. కొట్టినా.. కొత్తదనమే!

ఈ ఫొటోలు చూశారా.. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి తనయుడు అస్మిత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి, కేక్ కట్ చేయించి తినిపిస్తున్నది తాడిపత్రి రూరల్ సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి, పక్కన బొకేతో నిల్చున్నది అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కుమారుడి ఆశీర్వాదం కోసం వీరు ఇలా భక్తితో వెళ్లారు. ఇద్దరు సీఐలు, వారితో పాటు మరికొందరు పోలీసులు ఎమ్మెల్యే కుమారుడి ఇంటికి వెళ్లారంటే అక్కడి పరిస్థితి... పోలీసుల దుస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బాధాకరమేంటంటే.. పదిరోజుల కిందటే ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జిలాన్ తదితరులు సీఐ భాస్కర్‌రెడ్డి ఛాంబర్‌లోకే వెళ్లి దుర్భాషలాడారు. అయినా పోలీసులు ఏమీ చేయలేకపోయారు. ఈ ఘటనపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. తాడిపత్రిలో పోలీసులున్నారా..? అని ప్రశ్నించుకునే దుస్థితి కల్పించారు. ఈ తరుణంలో భాస్కర్‌రెడ్డితో పాటు తాడిపత్రి పోలీసులంతా ఎమ్మెల్యే కుమారుడికి శుభాకాంక్షలు చెప్పేందుకు వెళ్లడంపై జనం దుమ్మెత్తి పోస్తున్నారు. పోలీసుశాఖ పరువు తీశారంటూ మండిపడుతున్నారు. ఈ ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల తాడిపత్రి పోలీసుస్టేషన్‌లో జరిగిన పరిణామాలు, పది రోజులుగా కేసు నమోదు చేయకుండా నిర్లిప్తంగా ఉన్న ఉన్నతాధికారుల తీరు, ఏ సీఐని ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దుర్భాషలాడారో అదే సీఐ వారి నివాసానికి వెళ్లడం చూస్తే తాడిపత్రితో పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతోంది.

– సాక్షి ప్రతినిధి, అనంతపురం





జేసీ అస్మిత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి, కేక్ తినిపిస్తున్న సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి, చిత్రంలో సీఐ భాస్కర్‌రెడ్డి, పోలీసులు

కళకు చావు లేదు



బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాల సందర్భంగా అనంతపురం నగర వీధుల్లో కళాకారుల ర్యాలీ

● కళాజాతాలో ప్రముఖ సినీనటుడు ఎల్బీ శ్రీరాం



వర్సిటీల్లో విద్యార్థుల దుస్థితిని తెలుపుతూ...



దప్పుకొడుతున్న ఎల్బీ శ్రీరామ్, మాదాల రవి



కళాకారుల నృత్య ప్రదర్శన



సాంస్కృతిక ఉత్సవాల్లో సందేశాత్మక నృత్య రూపకం

అనంతపురం కల్చరల్: ప్రజా చైతన్యం కోసమే ఆవిర్భవించిన ప్రాచీన కళారూపాలకు చావు లేదని ప్రముఖ సినీనటుడు ఎల్బీ శ్రీరాం అన్నారు. బళ్లారి రాఘవ స్మారక సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి కళాజాతా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజా నాట్యమండలి కళాకారులు తమ అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. స్థానిక ఆర్ట్సకళాశాలలో జరిగిన కార్యక్రమానికి సినీ నటులు ఎల్బీ శ్రీరాంతో పాటు సినీ హీరో మాదాల రవి ఆత్మీయ అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎల్బీ శ్రీరాం మాట్లాడుతూ, ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా చైతన్య కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా జరిగాయన్నారు. మరోసారి రాష్ట్ర స్థాయిని ఆకర్షించేలా నిర్వహిస్తున్న బళ్లారి రాఘవ ఉత్సవాలు అనంతకు కీర్తిని తెస్తాయన్నారు. ఈ సందర్భంగా తన రచనలలోని విశేషాలను వివరిస్తూ చెప్పిన సంఘటనలు అందరినీ ఆలోచింపజేశాయి. లంకాదహనం, పద్మవ్యూహం, ప్రపంచ తంత్రం, గజేంద్రమోక్షం వంటి పౌరాణిక పేర్లతో సామాజిక అంశాలను స్పృశించే చైతన్యవంతమైన నాటకాల గురించి ఆయన వివరించారు. ముఖ్యంగా గంగిరెద్దు షార్ట్‌ఫిల్మ్‌లో అంతరించిన పోతున్న కళలను వివరించిన తీరు ఆకట్టుకుంది. సినీనటుడు మాదాల రవి మాట్లాడుతూ, కళ శక్తివంతమైన ఆయుధం లాంటిదన్నారు. నియంతలను సైతం నియంత్రించిన ఘనత కళాకారులదేనన్నారు. డాక్టర్ కేవలం శరీరంలోని జబ్బులను మాత్రమే పోగొట్టగలడనీ, కానీ కళాకారుడు సమాజానికి పట్టిన రుగ్మతలను తొలగించగలడన్నారు. టీవీల గురించి ప్రస్తావిస్తూ ఇటీవల వస్తున్న సీరియళ్ల తెలుగు సాహిత్యాన్ని కించపరిచేదిగా ఉందని అభిప్రాయపడ్డారు. చిన్నారి లోకాన్ని నాశనం చేస్తున్న టీవీ భూతాన్ని దూరం చేయడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. మోదీ నోట్ల రద్దు బదులు సీరియళ్లను, చెత్త కామెడీ షోలను రద్దు చేస్తే మరింత ప్రజామోదం ఉండేదని చమత్కరించారు. అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు యాదగిరి, సినీ రచయిత దేవేంద్ర, ఉత్సవ నిర్వాహకులు గోవిందరాజులు, ఈశ్వరయ్య తదితరులు మాట్లాడారు.

మూఢనమ్మకాలపై చైతన్య బావుటా

అనంతరం ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన పలు కళారూపాలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. ఆటపాటలతో అలరించిన కళాకారులు యోగి వేమన జీవితంలోని ఘట్టాలను అద్భుతంగా ప్రదర్శించారు. మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ ప్రజా చైతన్యం తెచ్చిన పద్యాలను ఆలపించిన తీరుకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందించారు. అలాగే సమాజంలో ఎదురవుతున్న ప్రతి సమస్యను ప్రతిబింబిస్తూనే పరిష్కారం చెప్పిన తీరు కూడా అలరించింది. అంతకు ముందు కూడా స్థానిక లలితకళాపరిషత్తు నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు సాగిన కళాజాతాలో కళాకారులు సందడి చేశారు.

27న అనంత ఆణిముత్యాల పురస్కార ప్రదానం

పెనుకొండ: ఈ నెల 27న అనంత ఆణిముత్యాల 7వ పురస్కార ప్రదానోత్సవాలను నిర్వహించనున్నట్లు సాహితీ గగన్‌మహల్ ట్రస్ట్ అధ్యక్షులు జూటూరు ప్రతాపరెడ్డి మంగళవారం తెలిపారు. జిల్లాలో జన్మించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ రంగాల్లో ఖ్యాతిని గడించిన వ్యక్తులను గుర్తించి, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అనంత ఆణిముత్యాల పురస్కారంతో గౌరవిస్తున్నట్లు తెలిపారు. పురస్కార గ్రహీతల్లో పరిపాలనా విభాగంలో డి.దీప్తి విలాస, శాంతి భద్రతల విభాగంలో ఎం.ఎన్.రెడ్డి, దేశ రక్షణ రంగంలో లెఫ్టినెంట్ జనరల్ వై.వి.కె.మోహన్, రెవెన్యూ రంగంలో కె.రమేష్, ఉద్యోగ రంగంలో వై. సూర్యనారాయణ, సాంకేతిక విద్యా రంగంలో కందాయ్ శ్రీనివాసన్, వైద్య విభాగంలో డాక్టర్ అక్బర్ సాహెబ్, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కె. శివశంకర్ నాయక్, స్వయంకృషి రాధబోయ, ఆధ్యాత్మికం డాక్టర్ ఎన్.ఆంజనేయులు, కంపెనీ సెక్రటరీ ఎ.జి.రవీంద్రనాథ్‌రెడ్డి, సామాజిక సేవ వై.దేవి, సంగీతం ఎస్. అబ్దుల్ షఫీక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సతీష్‌చంద్ర, వ్యవసాయం ఎ.ఉమామహేశ్వరి, నాట్య రంగం కృష్ణమూర్తిరాజు, లఘుచిత్రాల దర్శకుడు డాక్టర్ వినోద్ రాజేంద్ర, క్రీడాలు టి.నరేష్ ఉన్నారు.

ఓటేసిన జనం సిగ్గు పడుతున్నారు బాబూ

● ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి



అనంతపురం: టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన ప్రజలు... టీడీపీకి ఓటేసి తప్పుచేశామని సిగ్గు పడుతున్నారని ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి అన్నారు. 'నాకు ఓటేయకపోతే ప్రజలే సిగ్గుపడాలి' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై గోపాల్‌రెడ్డి మండిపడ్డారు. టీడీపీ పాలనలో రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్నారు. ముఖ్యంగా చంద్రబాబు రుణమాఫీ హామీని నమ్మి ఓట్లేసిన రైతులు, మహిళలు, చేనేతలు ఈరోజు టీడీపీపై దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. చంద్రబాబుకు అధికారం ఇచ్చినందుకు నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మి కులు ఈరోజు సిగ్గుపడుతున్నారన్నారు. ఇప్పటికైనా పరిపాలన తీరు మార్చుకుని ప్రజారంజక పాలన సాగించాలని సూచించారు.

చాంద్‌బాషాను బట్టలూడదీసి కొట్టండి

ప్రజలకు కదిరి టీడీపీ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ పిలుపు

కదిరి: కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషాకు మరోసారి అవమానం ఎదురైంది. వైఎస్సార్ సీపీ గుర్తుపై గెలిచి టీడీపీ కండువా కప్పుకున్న ఆయనపై కదిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఘాటుగా విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన వీడియో, ఆడియోలు కదిరిలో హల్‌చల్ చేయడంతో ఒక్క రోజు ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. కదిరిలోని షాదీమహల్‌లో దుల్హన్ పథకంపై సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి తన భార్య యశోదమ్మతో కలిసి కందికుంట హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ గుర్తుపై గెలిచి టీడీపీలో చేరిన వ్యక్తిని అసలు నమ్మవద్దంటూ చాంద్‌బాషాను లక్ష్యంగా చేసుకుని కందికుంట వ్యాఖ్యానించారు. రాబోవు ఎన్నికల్లో మతం పేరుతో ప్రజలను రెచ్చగొడితే బట్టలు ఊడదీసి కొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలు మారిన వారు ఆయా పార్టీలనే కాకుండా ప్రజలను కూడా మోసగించినట్లు భావించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి వారికి గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు.

'అనంతలో మరో క్రీడా సంగ్రామం

అనంతపురం సప్తగిరి సర్కిల్: మరో క్రీడా సంగ్రామానికి అనంత వేదికగా నిలిచింది. గురువారం నుంచి న్యూజిలాండ్‌కు చెందిన విదేశీ జట్టు అనంతలో పర్యటించనుంది. హట్ హాక్స్(న్యూజిలాండ్) క్లబ్‌కు చెందిన అండర్–15 టీమ్ ఈ టోర్నీలో పాల్గొనుంది. బుధవారం న్యూజిలాండ్ టీమ్ సభ్యులు అనంతకు చేరుకోనుండగా...టోర్నీ ఏర్పాట్లలో ఆర్డీటీ సిబ్బంది నిమగ్నమై ఉన్నారు.

2015 నుంచే ప్రారంభం

2015 నుంచి విదేశీ జట్లు అనంతను రావడం మొదలైంది. 2015లో డిసెంబర్‌లో శ్రీలంక అండర్–11, 13 జట్లు అనంతను సందర్శించాయి. 2017లో జూలైలో న్యూజిలాండ్‌కు చెందిన అండర్–17, సీనియర్ జట్లు పాల్గొన్నాయి. 2017 డిసెంబర్ చివరివారంలో శ్రీలంకకు చెందిన ఏషియన్ క్రికెట్ అకాడమీ, అండర్–13, 15 జట్లు అనంత క్రీడాకారులతో తలపడ్డాయి.

రేపటి నుంచి న్యూజిలాండ్‌తో క్రికెట్ టోర్నీ



టోర్నీలో తలపడుతున్న న్యూజిలాండ్, అనంత జట్లు(ఫైల్)

క్రీడాకారులకు సదావకాశం



జిల్లా క్రీడాకారులకు ఇదో మంచి అవకాశంగా చెప్పవచ్చు. విదేశీ జట్లతో ఆడటం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అందుకే ఇలాంటి టోర్నీలు నిర్వహిస్తున్నాం. క్రికెట్‌తో పాటు మరిన్ని క్రీడల్లో ఇదే పద్ధతిని కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

–మాంచో ఫెర్రర్, ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్

టచ్ చేస్తే ఢాం

నెట్‌వర్క్ చూపించదు... ఇక నెట్ అసలేరాదు... కొద్దిసేపు వాడితే వేడెక్కిపోతుంది... అయినా అలాగే వాడామా...ఢాం మంటూ పేలిపోతుంది... అంగన్‌వాడీలకు ప్రభుత్వం అందజేసిన సెల్‌ఫోన్ల పరిస్థితి ఇది. అయినా వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేస్తుండడంతో అంగన్‌వాడీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

– అనంతపురం సెంట్రల్

ప్రచారం జాస్తి.. నాణ్యత నాస్తి

- మూగబోతున్న స్మార్ట్ ఫోన్లు
- నాసిరకం సెల్‌ఫోన్లు.. మొరాయిస్తున్న సర్వర్లు
- తలలు పట్టుకుంటున్న అంగన్‌వాడీలు
- లక్షలాది రూపాయలు దుర్వినియోగం



జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు : 5,126

సెల్‌ఫోన్లు అందుకున్న అంగన్‌వాడీలు : 5,126

ఒక్కో సెల్‌ఫోన్ ధర - రూ. 6 వేలు

ఖర్చు చేసిన మొత్తం - రూ. 3.07 కోట్లు

ఫలితం - శూన్యం

పారదర్శకమైన సేవలు అందించేందుకు జిల్లాలోని 5,126 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు రెండు నెలల క్రితం అధికారులు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశారు. అంతేకాదు స్మార్ట్ ఫోన్ ఉపయోగించే విధానంపై వారికి శిక్షణ తరగతులు కూడా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల రోజువారీ హాజరు, పోషకాహార పంపిణీ సమాచారం ఏ రోజుకు ఆరోజు స్మార్ట్‌ఫోన్ ద్వారా సెంట్రల్ సర్వర్‌కు పంపాల్సి ఉంటుంది. అలాగే గర్భవతులకు కౌన్సెలింగ్, చిన్నిపిల్లల ఆహారపు అలవాట్లు నేర్పించేందుకు, పిల్లల గ్రోత్ మానిటరింగ్ చార్ట్‌ను తయారుచేయడం, నిజ సమయ సమాచారంపై నివేదికలు అందించేందుకు ఈ ఫోన్‌లు ఉపయోగించాల్సి ఉంటుంది.

పని ఎక్కువ...సెల్‌ఫోన్‌లో ఫీచర్లు తక్కువ

ప్రస్తుత సాదాసీదా ఫోన్లు కూడా రూ. 10 వేలపైనే ఉన్నాయి. కానీ వివిధ పనుల నిమిత్తం అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించిన సెల్‌ఫోన్లు కేవలం రూ. 6 వేలుతో కొనుగోలు చేశారు. దాదాపు జిల్లాపైనే రూ. 3.07 కోట్లు ఖర్చు చేశారు. అయితే ఈ సెల్‌ఫోన్ల ఫీచర్లు, ర్యామ్, మెమరీ సామర్థ్యం చాలా తక్కువగా ఉంది. అందువల్లే ఇవి రెండు నెలలకే మొరాయిస్తున్నాయి. ఇటీవల చెన్నేకొత్తపల్లి సెక్టార్ మీటింగ్‌లో ఎన్ఎస్ గేట్ అంగన్‌వాడీ కార్యకర్త పాడైపోయిన సెల్‌ఫోన్లను ఉన్నతాధికారులకు అప్పగించేశారు. ఇక్కడ మాత్రమే కాదు చాలా చోట్ల కార్యకర్తలు ఈ సెల్‌ఫోన్లు తమ కొద్దంటూ ఉన్నతాధికారులతో మొరపెట్టుకుంటున్నారు. చాలా ఫోన్లకు సిగ్నల్ సరిగా రావడం లేదని, అసలు నెట్ యాక్సెస్ కావడం లేదని చెబుతున్నారు. మరికొన్ని సెల్‌ఫోన్లు అయితే కనీసం ఆన్ కావడం లేదని కార్యకర్తలు వాపోతున్నారు. అలాగే రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేసిన సెల్‌ఫోన్లు ఏకంగా పేలిపోతున్నాయి. నెలకిందట తణుకు, వారం కిందట చిత్తూరు జిల్లాలో ఒకొక్కటి చొప్పున సెల్‌ఫోన్లు పేలాయి. దీంతో జిల్లాలోని అంగన్‌వాడీ కార్యకర్తలు భయాందోళనకు గురవుతున్నారు.

పేరుకే స్మార్ట్



అంగన్‌వాడీలకు పంపిణీ చేసిన సెల్‌ఫోన్లు పేరుకే స్మార్ట్. అవి సరిగా పనిచేయడం లేదు. అయినా ఎప్పటికప్పుడు హాజరు, పోషకాహార వివరాలు తెలియజేయాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నారు. పనిచేయని వాటిని అంటగట్టి అన్ని చేయాలని చెబుతున్నారు. దీంతో జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– వనజ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, జిల్లా కార్యదర్శి

రాష్ట్ర స్థాయిలోనే కొనుగోలు



అంగన్‌వాడీ సెంటర్‌లకు ఇచ్చిన స్మార్ట్‌ఫోన్లు రాష్ట్ర స్థాయిలో కొనుగోలు చేశారు. జిల్లాకు వచ్చిన వాటిని మేము పంపిణీ చేశాం. ఫోన్లు నాణ్యమైనవి కావని చెప్పడం సరికాదు. ఫోన్ ప్రాబ్లం మా దృష్టికి తీసుకొస్తే మరమ్మత్తులు చేయిస్తాం. నాణ్యత లేవని అనడం సరికాదు.

– జి.వెంకటేశం, ప్రాజెక్టు డైరెక్టర్, ఐసీడీఎస్

ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా



మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్, చిత్రంలో ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి

అనంతపురం: ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ అశోక్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఫ్యాక్షన్ గ్రామాల పోలీసు అధికారులతో మంగళవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీతోపాటు ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి ప్రత్యేక సమావేశమయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ ఇతర ప్రభుత్వ శాఖల సహకారం తీసుకుని ఫ్యాక్షన్‌ను మొగ్గలోనే తుంచి వేయాలన్నారు. ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న ప్రతి గ్రామంపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. గతంలో చోటు చేసుకున్న ఘటనలు నుంచి తాజా పరిణామాలు వరకు గ్రామాల్లోని పరిస్థితులపై ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్ఐలు పైస్థాయి అధికారులకు సమాచారం చేరవేయాలన్నారు. తరచూ గ్రామాల సందర్శన, పల్లె నిద్రలు చేపట్టడంతో పాటు గ్రామాల్లో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు.

అతిగా మద్యం తాగి బేల్దారి మృతి



మృతుడు దివాకర్‌రెడ్డి

గుంతకల్లు: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం రాత్రి మోతాదుకు మించి మద్యం తాగిన ఓ బేల్దారి గుంతకల్లు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మృతి చెందాడు. మంగళవారం ఉదయం ప్రయాణికులు కనుగొన్నారు. మృతుడు పట్టణానికి చెందిన దివాకర్‌రెడ్డి (26)గా గుర్తించారు. ఇతని తల్లిదండ్రులు పొట్టకూటి కోసం అనంతపురం వలస వెళ్లారు. దివాకర్‌రెడ్డి బళ్లారిలో బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అతిగా మద్యం తాగడం వల్లే చనిపోయి ఉంటాడని టూటౌన్ పోలీసులు భావిస్తున్నారు.

ట్రాక్టర్ కింద పడి మహిళా కూలీ మృతి

ధర్మవరం రూరల్: పొలం పనులు ముగించుకుని ట్రాక్టర్‌లో తిరిగి వస్తున్న మహిళా కూలీ కుదుపులకు అదుపుతప్పి కిందపడటంతో దుర్మరణం చెందింది. చింతలపల్లికి చెందిన కొందరు కూలీలు వ్యవసాయ పనుల కోసం రాజేష్ అనే రైతు పొలానికి మంగళవారం ఉదయం వెళ్లారు. పనులు ముగించుకున్నాక సాయంత్రం ట్రాక్టర్‌లో తిరిగి వస్తున్నారు. వసంతపురం రైల్వేగేటు సమీపంలోని స్పీడ్‌బ్రేకర్ వద్ద బ్రేక్ వేయగానే కుదుపులకు అదుపుతప్పి ఇంజిన్ పక్కన కూర్చున్న మహిళా కూలీ ఎరికల సావిత్రి(38) కిందపడి మృతి చెందింది.

తిరుగింపుల్లో భోజనం కోసం గొడవ

హిందూపురం రూరల్: పెళ్లి తిరుగింపుల్లో భోజనం సరిగా లేదని వధూవరుల బంధువులు గొడవ పడ్డారు. హిందూపురం రూరల్ ఎస్ఐ నాగశేఖర్ తెలిపిన మేరకు.. మేళాపురానికి చెందిన న్యామత్‌బీకి కిరికెరలోని ఫయాజ్‌తో ఆదివారం వివాహమైంది. మంగళవారం సాయంత్రం వలిమా (తిరిగింపులు) కార్యక్రమానికి పెళ్లి కుమార్తె బంధువులు హాజరయ్యారు. అయితే భోజనం సరిగా పెట్టలేదని ఇరువర్గాల వారూ గొడవకు దిగారు. పెళ్లికుమార్తె అన్న న్యాయమద్, సమీప బంధువు రమీజా పెళ్లికొడుకు సమీప బంధువులు నాయజుల్లా, సమీవుల్లా కొట్టుకున్నారు. ఈ నలుగురికీ స్వల్పంగా గాయాలయ్యాయి. పరస్పరం రూరల్ పోలీసులకు ఫిర్యాదులు చేశారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

డయల్-100కు 1,567 కాల్స్

అనంతపురం: పోలీసు శాఖ ప్రవేశపెట్టిన డయల్ – 100కు డిసెంబరులో జిల్లా వ్యాప్తంగా 1,567 ఫోన్‌కాల్స్ వచ్చాయని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం సంబంధిత అధికారులతో ఎస్పీ సమీక్షించారు. గత నెలలో రోజూ సగటున సుమారు 52 కాల్స్ రాగా, వివిధ సమస్యలు, బాధలు, ఘటనలపై ప్రజలు సమాచారం అందించారన్నారు. కదిరి, ఓడీ చెరువు, ఇటుకలపల్లి, తాడిపత్రి పట్టణం, కనేకల్లు, హిందూపురం రూరల్, రొళ్ల, ఎన్‌పీ కుంట పోలీస్ స్టేషన్ల పరిధిలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకుని 56 మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ. 1,11,260 స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. అనంతపురం, తాడిపత్రి పట్టణాల్లో వ్యభిచార కేంద్రాలపై దాడులు చేసి ఆరుగురు వర్కర్లను పట్టుకుని హోంకు తరలించామన్నారు. అమ్మాయిలను వేధిస్తున్న ఎనిమిది మంది ఈవ్‌టీజర్లను పట్టుకుని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. పోలీస్ వాట్సాప్ నంబరు 99898 19191కు గత నెలలో సంక్షిప్త సందేశాలు, వాయిస్ కాల్స్ కలిపి మొత్తం 2,310 వచ్చాయన్నారు. వీటి సమాచారంతో తప్పిపోయిన ఇద్దరు పిల్లలు, అనాథగా పడివున్న ఓ వృద్ధుడిని వృద్ధాశ్రమానికి తరలించామన్నారు. డయల్–100 కు వచ్చిన కాల్‌తో బాధితులకు వందశాతం న్యాయం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.

శతాధిక వృద్ధురాలి మృతి



మృతి చెందిన సిద్ధమ్మ(115)

లేపాక్షి: బిసలమానేపల్లికి చెందిన జాలగిరి సిద్ధమ్మ (115) అనే శతాధిక వృద్ధురాలు సోమవారం రాత్రి మృతి చెందింది. ఈమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సిద్ధమ్మ నాలుగు తరాలు చూసిందని, కుమారులు, కుమార్తెలు, కోడళ్లు, మనవళ్లు, మనవరాళ్లు, మునిమనువలు కలిసి మొత్తం 120 మంది ఉన్నట్టు కుమారుడు జయరామప్ప తెలిపారు.

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.



కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

ఉద్యోగం చూపకపోతే డిగ్రీలతో ఏం చేయాలి?

- ఫార్మ్‌–డి పట్టభద్రుల ఆవేదన
- కలెక్టరేట్ ఎదుట నిరవధిక నిరసన



కలెక్టరేట్ ఎదుట నిరవధిక నిరసన చేపట్టిన ఫార్మ్‌–డి (డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) విద్యార్థులు

అనంతపురం అర్బన్ : ఆరేళ్ల పాటు చదవి పట్టభద్రులుగా బయటికి వచ్చిన తమకు కనీస స్థాయిలో కూడా ఉద్యోగాలను ప్రభుత్వం చూపకపోతే మా పరిస్థితి ఏమిటి? .. డిగ్రీలు తీసుకొని ఏం ప్రయోజనమ ని ఫార్మ్‌–డి (డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ఉద్యోగాలు చూపాలంటూ ఫార్మసీ డాక్టర్ల సంఘం ఆధ్వ ర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరవధిక నిరసన చేపట్టారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ 2008లో భారత ప్రభుత్వం, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా దేశంలో ఫార్మ్‌–డి కోర్సును దేశంలో ప్రవేశ పెట్టిందన్నారు. రాష్ట్రవాప్తంగా నాలుగు బ్యాచ్‌లు బయటికి వచ్చాయన్నారు. 3,300 మంది పట్టభద్రులు ఉన్నారన్నారు. ఆరేళ్ల డిగ్రీ కోర్సుకు ఒక్కో బ్యాచ్‌కు రూ.400 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఇలా నాలుగు బ్యాచ్‌లకు రూ.1,600 కోట్లు ఖర్చు అయ్యిందన్నారు. డిగ్రీ సాధిస్తే ఉద్యోగం వస్తుందని, జీవితంలో స్థిరపడొచ్చని తామంతా ఈకోర్సులో చేరామన్నా రు. ప్రభుత్వం నుంచి హామీ వచ్చే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.ఆందోళనకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాలరెడ్డి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి వవన్, నాయకులు రాజ్‌వర్ధన్, రుద్ర, భవాని, ఫార్మ్‌–డి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో క్రీడాకారుల ఎంపిక

అనంతపురం సప్తగిరి సర్కిల్ : ఈ నెల 21, 22న వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, స్విమ్మింగ్‌లో శిక్షణ అందించేందుకు క్రీడాకారుల ఎంపికలను నిర్వహించనున్నారు. భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ ట్రెనింగ్ సెంటర్, డా.వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియం, జీఎంసీ బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్, యానాంలో ఎంపికను నిర్వహించనున్నారు. 2018–19 క్రీడా సంవత్సరానికి సంబంధించిన క్రీడాకారుల(బాలుర) ఎంపిక ఉంటుంది. ఎంపికై న క్రీడాకారులకు వసతి, విద్యా, భోజన సదుపాయాలను కల్పిస్తూ అర్హులైన, అనుభవం కలిగిన శిక్షకులచే శిక్షణ అందించనున్నారు. శిక్షణను రెసిడెన్షియల్, డే బోర్డర్స్ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఈ ఎంపికలకు 12 ఏళ్ల నుంచి 18ఏళ్లలోపు ఉన్న బాలురు అర్హులు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, క్రీడా నైపుణ్యం సర్టిఫికెట్లు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు–4, క్రీడా దుస్తులతో హాజరు కావాలన్నారు. వివరాలకు 0884–2323435, 9490187723 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల దరఖాస్తుల స్వీకరణ

అనంతపురం అర్బన్ : జిల్లాలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌ల్యాగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. తొమ్మిది కేటగిరీల ఉద్యోగాలకు సంబంధించి 57 పోస్టుల భర్తీ చేసేందుకు అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ ఎస్.రఘునాథ్ మాట్లాడుతూ దరఖాస్తుల సమర్పణ ప్రక్రియ ఈ నెల 12తో ముగుస్తుందన్నారు. దరఖాస్తులను ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు దాఖలు చేసేందుకు ఉద్యోగ వివరం ప్రక్రారం పెట్టెలను కలెక్టరేట్‌లోని ‘మీ కోసం’ కౌంటర్ల ఆవరణలో ఏర్పాటు చేశామన్నారు. సంబంధిత కేటగిరీ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థి అక్కడ ఉంచిన పెట్టెలో దరఖాస్తులను వేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుల సమర్పణకు గడువు ముగిసిన తరువాత వాటి పరిశీలన ప్రక్రియ చేపడతామన్నారు.



దరఖాస్తులను పెట్టెలో వేస్తున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు

ఏపీఎంఐపీలో ఉద్యోగ అవకాశాలు

అనంతపురం అగ్రికల్చర్: ఏపీఎంఐపీ పరిధిలో ఖాళీగా ఉన్న మైక్రో ఇరిగేషన్ ఇంజినీరు, మైక్రో ఇరిగేషన్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ (ఎంఐడీసీ) పోస్టులను ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నారు. ఈనేపథ్యంలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ పీడీ ఎం.వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఐ ఇంజినీరు పోస్టు బీసీ–ఏ కేటగిరీ కింద మహిళలకు కేటాయించినట్లు తెలిపారు. అగ్రికల్చర్ బీఎస్సీ ఇంజినీరింగ్ చేసిన వారు అర్హులన్నారు. 18 నుంచి 40 ఏళ్లు ఉండాలన్నారు.

దివ్యాంగులకు 12 సంవత్సరాల వయస్సు సడలింపు ఉంటుందన్నారు. ఎంఐడీసీ పోస్టుకు హార్టికల్చర్, అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ అర్హులన్నారు. బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, ఇతరత్రా వివరాలతో ఈనెల 9వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు స్థానిక రైతుబజార్ సమీపంలో ఉన్న ఏపీఎంఐపీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు –	05ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–ఖాళీ లేవు
వసంతోత్సవం	–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: : కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి బుధవారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహామంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటలనుండి యదావిధిగా పూజల కొనసాగింపు.
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం

33.2°/17.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3



హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ :9010748990
అనంతపురం రూరల్- సంగప్ప : 9703878799



పోలీసుల పహారాలో జన్మభూమి

అనంతపురం న్యూసిటీ:

ఊహించిన విధంగానే పోలీసుల పహారాలో జన్మభూమి గ్రామ సభలు మొదలయ్యాయి. నగరంలోని 1, 12, 25, 33, 45 డివిజన్లలో మంగళవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో స్పెషల్ పార్టీ పోలీసులను రంగంలోకి దింపారు. అర్జీలిచ్చేందుకు వెళ్తున్న ప్రజలను అడుగడుగునా అధికార పార్టీ నేతలు, పోలీసులు, అధికారులు అడ్డుకున్నారు. 45వ డివిజన్‌లో మేయర్ స్వరూపను కార్పొరేటర్ నటేష్ చౌదరి అవమానించారు. దీనిపై ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిని మేయర్ నిలదీశారు. సంస్కారహీనంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎంహెచ్ఓ డాక్టర్ ఆదిశేషు ఎండలోనే నిల్చున్నా ఎమ్మెల్యే గన్‌మెన్‌లు వేదికపై కూర్చోవడం పెద్ద దుమారం రేపింది. ఒకటో డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రసంగాన్ని స్థానిక వైఎస్సార్ సీపీ డివిజన్ కన్వీనర్ హనుమంతు అడ్డుకుని సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. పింఛన్, సొంతిళ్లు కోసం ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూపకు విన్నవించేందుకు వెళ్తున్న ప్రజలను పోలీసులు అడ్డుకున్నారు.



పింఛన్ రాలేదంటూ ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న ఒకటో డివిజన్‌కు చెందిన వరలక్ష్మి



పోలీసుల బందోబస్తు నడుమ జరుగుతున్న జన్మభూమి కార్యక్రమం

వైఎస్సార్‌సీపీ నిరసన

ఒకటో డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ డివిజన్ కన్వీనర్ హనుమంతు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మూడేళ్లుగా పింఛన్లు, ఇళ్లు, వాటర్ ప్లాంట్, పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారంటూ ఎమ్మెల్యేను ఆయన నిలదీశారు. సమస్యల పరిష్కారం కానప్పుడు ఈ కార్యక్రమమెందుకన్నారు. చివరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి అక్కడి నుంచి పంపించేశారు.

ఎమ్మెల్యే వర్సెస్ మేయర్

45వ డివిజన్‌లో జన్మభూమి కార్యక్రమానికి వస్తున్న మేయర్ స్వరూపకు దారి ఇవ్వకుండా కార్పొరేటర్ నటేష్ చౌదరి(టీడీపీ) వేదికపై కాలుపై కాలేసుకుని కూర్చొన్నారు. దీంతో మేయర్ అసహనానికి గురయ్యారు. చివరకు వెనుక వరుసలో కూర్చొనేందుకు వెళుతుండగా ముందుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. 33వ డివిజన్‌లో కార్యక్రమం ముగిసిన తర్వాత సంస్కారహీనంగా వ్యవహరిస్తున్న ఎందుకు నోరుమెదపలేకపోయారని ఎమ్మెల్యేను ఆమె ప్రశ్నించారు. అనంతరం మేయర్ డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావుపై మండిపడ్డారు. ప్రోటోకాల్ పాటించే విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కమిషనర్ పీవీవీఎస్ మూర్తి, డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్లు లాలెప్ప, రంగాచారి, సరళ, విజయశ్రీ, లక్ష్మీరంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బేల్దారి ఆత్మహత్య

అనంతపురం: నగరంలోని రుద్రంపేట వికాస్‌నగర్‌కు చెందిన చిన్న అంజన్న కుమారుడు బేల్దారి గంగాధర్(19) కడుపునొప్పి తాళలేక మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. గంగాధర్ కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. సాయంత్రం ఇంట్లోకి వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు ఎంతసేపటికీ తెరువకపోవడంతో అనుమానం వచ్చింది. అనుమానంతో తలుపులు తొలగించి చూడగా గంగాధర్ విగతజీవిగా కనిపించాడు. దీంతో నాల్గో పట్టణ పోలీసులకు వారు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకుని పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

ముడుపులిస్తేనే బిల్లు!

- వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లుల మంజూరులో సిబ్బంది చేతివాటం
- ఒక్కో లబ్ధిదారుడి నుంచి రూ. 2వేలు వసూలు

అనంతపురం రూరల్: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటేనే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని, లేకుంటే అన్నీ రద్దు చేస్తామంటూ ఓ వైపు అధికారులు పేర్కొంటూనే.. మరోవైపు మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి బిల్లులు మంజూరు చేయకుండా వేధింపులకు గురిచేస్తున్నారు. సంక్షేమ పథకాల లబ్ధి చేకూరకుండా ఎక్కడ అడ్డుకుంటారోనన్న ఆందోళనతో పలువురు లబ్ధిదారులు అప్పులు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. వీటికి సంబంధించి బిల్లులు చేసేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది రూ. వెయ్యి నుంచి రూ. 2 వేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలిసినా.. అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, బిల్లులు సక్రమంగా మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

అధికారుల వైఫల్యంపై వినూత్న నిరసన



శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి వినతిపత్రం అందచేస్తున్న విద్యార్థులు

ఎస్కేయూ: క్యాంపస్ విద్యార్థుల సమస్యల పరిష్కారంలో అధికారుల వైఫల్యాన్ని నిరసిస్తూ వర్సిటీ కేంద్ర గ్రంథాలయం వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి విద్యార్థి సంఘం నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. రీడింగ్ హాలును 24 గంటలు అందుబాటులో ఉంచాలని పలుమార్లు విన్నవించినా.. స్పందన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ రాత పరీక్షలను దృష్టిలో ఉంచుకుని రీడింగ్‌హాలును అందుబాటులో తీసుకరావాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా జన్మభూమి కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొనడం హేయమైన చర్యగా అభివర్ణించారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు భానుప్రకాష్ రెడ్డి, జయచంద్రా రెడ్డి, రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జాన్సన్‌బాబు, ఏపీఎస్ఎఫ్ నాయకులు సురేష్ రావులచెరువు, బాషా, ఆంజినేయులు, రాజారెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలకు రక్షణ కరువు

అనంతపురం టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ముస్లిం, మైనార్టీలకు రక్షణ కరువైందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నదీం అహ్మద్ ధ్వజమెత్తారు. నిరంతరం వారిపై దాడులకు తెగబడుతున్నా ప్రభుత్వం నిందితులపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ముస్లిం జేఏసీ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు ఆదిశగా అడుగులు వేయడం లేదన్నారు. రాజమహేంద్రవరంలో జరిగిన మౌజన్ ఫరూక్ హత్యను సీబీఐతో విచారణ జరిపించి అసలైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు దాదా గాంధీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముస్లిం, మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండించాల్సిన బీజేపీ ప్రభుత్వం తమకు పట్టనట్లు వ్యవహరించడమే కాకుండా ఆరాచక శక్తులను పెంచి పోసిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు జాఫర్, ముస్లిం మైనార్టీ నేతలు బుడేన్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ప్రభాకర్, మల్లికార్జున, మౌలానా, షెక్షావలి, ఖలిఖుల్లాఖాన్, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ముస్లిం నేతలు

సంక్షేమ హాస్టళ్లు అభివృద్ధికి లోగిళ్లు



సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం ఎడ్యుకేషన్: విద్యార్థుల సంక్షేమ హాస్టళ్లు అభివృద్ధికి లోగిళ్లు లాంటివని సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి లక్ష్మానాయక్ అన్నారు. 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమంలో మంగళవారం 'సంక్షేమం–సంతృప్తి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. డీఆర్డీఏ వద్దనున్న ఎస్సీ హాస్టళ్ల నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపకార వేతనాలు, ఉన్నత లభ్యత పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఎన్టీఆర్ విదోన్నతి, వసతి గృహాలు, ఉచిత విద్యుత్, ఎస్సీ, ఎస్టీలకు చేయూత తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ రెడ్డిబాలాజి, హెచ్‌డబ్ల్యూఓలు శ్రీరాములు, రామునాయక్, సంజీవరాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

ల్యాబ్ డబ్

- ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సౌకర్యాల లేమి
- ల్యాబ్ గదులు కరువు, పరికరాలు అంతంతే
- పట్టించుకోని పాలకులు
- ఆందోళనలో విద్యార్థులు

ఇంటర్ కళాశాలలు	11
పరీక్షా కేంద్రాలు	02
సైన్స్ గ్రూప్ విద్యార్థులు	509
ఒకేషనల్ విద్యార్థులు	495



రాయదుర్గం జూనియర్ కళాశాలలో ఉన్న అరకొరగా ఉన్న పరికరాలతోనే ప్రాక్టికల్స్ చేయిస్తున్న కెమిస్ట్రీ లెక్చరర్ అరుణ

రాయదుర్గం: నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లోని ఇంటర్మీడియట్ విద్యార్థులు అసౌకర్యాల మధ్యే ప్రాక్టికల్ పరీక్షలకు సిద్ధం కావాల్సిన దుస్థితి నెలకొంది. విద్యార్థుల సంఖ్యకు తగిన ప్రత్యేక ల్యాబ్ గదులు, పరికరాలు, కంప్యూటర్లు లేక విద్యార్థులతో పాటు అధ్యాపకులు సైతం ఇబ్బంది పడుతున్నారు. రాయదుర్గం పరీక్షా కేంద్రం అయిన జూనియర్ కళాశాలలో జనరల్ గ్రూపు పరిస్థితి కాస్త మెరుగ్గానే ఉన్నా ఒకేషనల్ కోర్సు విద్యార్థులను పరికరాల కొరత పట్టిపీడిస్తోంది. తరగతి గదులనే ల్యాబ్‌లుగా వినియోగించుకోవాల్సి వస్తోంది. కళాశాలలో సిరికల్చర్, కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, కంప్యూటర్ అండ్ ఇంజనీరింగ్, రిటైల్ మేనేజ్‌మెంట్, అకౌంట్ అండ్ ట్యాక్సేషన్ కోర్సులకు సంబంధించి ల్యాబ్ పరికరాలు అరకొరగా ఉన్నాయి. ఉన్న వాటితో ప్రాక్టికల్స్ ముగించేందుకు అధ్యాపకులు సిద్ధమయ్యారు. మొత్తం 500 మంది జనరల్, ఒకేషనల్ విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొననున్నారు. పేరుకుమాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రాక్టికల్స్ కోసం కళ్యాణదుర్గానికి...

సిరికల్చర్ కోర్సు చదివే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానమైన కాటేజ్ బేసిన్, రీలింగ్ మిషన్, ఇంక్ బేటా మిషన్ వృథాగా ఉన్నాయి. ప్రాక్టికల్స్ కోసం కళ్యాణదుర్గం జూనియర్ కళాశాలకు వెళ్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కంప్యూటర్ అండ్ ఇంజనీరింగ్ కోర్సు విద్యార్థులు 70 మందితో పాటు ఇతర ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా కంప్యూటర్లు లేవు. కేవలం మూడు కంప్యూటర్లపైనే వీరంతా పనిచేయాల్సిన పరిస్థితి. అలాగే సీటీ కోర్సు విద్యార్థులకు సర్వే పరికరాలు కూడా అందుబాటులో లేవు. కణేకల్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సైన్స్ ల్యాబ్‌లో ఫర్నీచర్ కొరత తీవ్రంగా ఉంది. విద్యార్థులు నేలపై కూర్చొని ప్రాక్టికల్స్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కెమిస్ట్రీ ల్యాబ్‌లో గ్లాస్ వేర్స్, ఫిజిక్స్ ల్యాబ్‌లో కొన్ని పరికరాలు కూడా అందుబాటులో లేక పోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల గురించి ఆందోళన చెందుతున్నారు.

రెండు కేంద్రాలు.. 11 కళాశాలలు

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాయదుర్గం, కణేకల్లు కేంద్రాలుగా ఉన్నాయి. అయితే 11 కళాశాలకు చెందిన 509 మంది సైన్స్ గ్రూపు, 495 మంది ఒకేషనల్ విద్యార్థులు ప్రా క్టికల్స్‌లో పాల్గొనాల్సి ఉంది. జంబ్లింగ్ పద్ధతిలో పరీక్షలు నిర్వహిస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.

“ నేలపైనే ప్రాక్టికల్స్ చేస్తున్నాం



ల్యాబ్స్‌కు ఫర్నీచర్ లేకపోవడంతో నేలపై కూర్చొనే ప్రాక్టికల్స్ చేస్తున్నాం. అలాగే గ్లాస్ వేర్స్, ఫిజిక్స్‌లో ప్రాక్టికల్స్‌కు కొన్ని పరికరాలు కూడా లేవు. ప్రాక్టికల్స్ సమస్యలను లెక్చరర్ల దృష్టికి తీసుకెళ్లాం. సత్వరమే పరిష్కరించాలని కోరాం.
– బి.లింగేష్, సైన్స్ విద్యార్థి , కణేకల్లు

పదిరోజుల్లో సౌకర్యాలన్నీ కల్పిస్తాం



ల్యాబ్స్‌లో ఫర్నీచర్ కొరత, గ్లాస్ వేర్స్, ఫిజిక్స్‌లో కొన్ని పరికరాల కొరత ఉన్నది వాస్తవమే. ల్యాబ్స్‌లో పరికరాల కొనుగోలు, కెమికల్స్ కొనుగోలుతో పాటు సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరయ్యాయి. పది రోజుల్లోగా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. – షాషావలి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కణేకల్లు ”

‘వార్షిక బడ్జెట్ ప్రణాళికను పంపండి’

అనంతపురం ఎడ్యుకేషన్: ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, కేజీబీవీ, గురుకుల, సాంఘిక సంక్షేమ, ట్రైబల్ ఉన్నత పాఠశాలలు 2018–19 సంవత్సరానికి సంబంధించి ఆర్ఎంఎస్ఏ వార్షిక బడ్జెట్ ప్రణాళికను వెంటనే పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధనాచార్యులు హెచ్ఎంలను ఆదేశించారు. 149 స్కూళ్లు ఇంకా ఈ నివేదికలు సమర్పించలేదని ఈనెల 4లోగా వారందరూ పంపాలని సూచించారు. అలాగే ఆర్ఎంఎస్ఏ కింద పోస్టులు మంజూరైన పాఠశాలల్లోని ఉపాధ్యాయుల వివరాలను స్థానిక కేఎస్ఆర్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో అందజేయాలని ఆదేశించారు.

డిప్యూటీ సర్వేయర్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న సర్వే, భూరికార్డుల శాఖ ఏడీ మచ్చీంద్రనాథ్, అధికారులు

అనంతపురం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన రాత పరీక్ష ద్వారా డిప్యూటీ సర్వేయర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ మంగళవారం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సర్వే, భూరికార్డుల శాఖ కార్యాలయంలో ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఇతర అధికారులు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ డిప్యూటీ సర్వేయర్ పోస్టులకు 22 మందిని ఏపీపీఎస్సీ ఎంపిక చేసిందన్నారు. వీరి ఒరిజినల్ సర్టిఫికెట్లను మూడంచల పద్ధతిలో పరిశీలించామన్నారు. నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నా రు. ఆ తరువాత వీరికి పోస్టింగ్స్ ఇస్తామన్నారు.

7న మార్పు బాలకృష్ణమ్మ ‘స్మారకోపన్యాసం’

అనంతపురం ఎడ్యుకేషన్: ఉపాధ్యాయ ఉద్యమయోధుడు మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 7న ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ హాలులో ‘స్మారకోపన్యాసం’ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(1938) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కులశేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. స్మారకోపన్యాసం సందర్భంగా ‘నేటి విద్యారంగం–సమస్యలు’ అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా అఖిల భారత విద్యా హక్కుల వేదిక అధ్యక్ష వర్గ సభ్యులు ప్రొఫెసర్ కె.చక్రధర్‌రావు, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు, ఉపాధ్యాయ ప్రగతి ప్రధాన సంపాదకులు జి.సత్యనారాయణ, సదాశివరావు, సత్యం, సుబ్బారెడ్డి, వెంకటేవ్వరరావు, మల్లయ్య, కమలాకర్ రావు, మార్పు బాలగంగాధర్ హాజరవుతారని వెల్లడించారు.

దత్తత గ్రామాల అభివృద్ధికి భాగస్వాములవుదాం



మాట్లాడుతున్న రెక్టార్ ప్రొఫెసర్ హెచ్ .లజిపతిరాయ్

ఎస్కేయూ: వర్సిటీ దత్తత గ్రామాల్లో అమలువుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములవుదామని విభాగాధిపతులకు ఎస్కేయూ రెక్టార్ ప్రొఫెసర్ హెచ్.లజిపతిరాయ్ పిలుపునిచ్చారు. క్యాంపస్ కళాశాలలోని ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఆయన విభాగాధిపతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఆదేశించిన మేరకు జన్మభూమి కార్యక్రమాల్లో నిర్దేశించిన వ్యవసాయం, నీటి యాజమాన్య పద్ధతులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆయా విభాగాల విద్యార్థులు కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్యాంపస్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రెడ్డి వెంకటరాజు, ఆర్ట్స్ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్వీ పుల్లారెడ్డి, ప్రొఫెసర్ పి.రవీంద్ర రెడ్డి, డాక్టర్ ఎంవీ లక్ష్మయ్య, ప్రొఫెసర్ నాగభూషణరాజు తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ లిస్టు విడుదల

అనంతపురం న్యూసిటీ: క్షయ నివారణ సంస్థలో కాంట్రాక్టు బేస్ కింద పనిచేసేందుకు ఇటీవలనే దరఖాస్తులను ఆహ్వానించారు. ఇందులో భాగంగానే మెరిట్ లిస్టును విడుదల చేసినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ కేవీఎన్ఎస్ అనిల్ కుమార్ తెలిపారు. డీఎంహెచ్ఓ కార్యాలయం, ప్రభుత్వ వెబ్‌సైట్‌లో మెరిట్ లిస్టును చూసుకోవచ్చన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు విజయవాడకు పంపాలి


అనంతపురం న్యూసిటీ: ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్లు ఇక నుంచి విజయవాడకు పంపాలని ఆ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఆర్‌బీఎస్ ఆఫీసును హైదరాబాద్ నుంచి విజయవాడకు మార్చారని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు ఎస్ఆర్‌బీఎస్ లైఫ్ సర్టిఫికెట్లు రిటైర్డ్ అయిన మరుసటి నెల 15వ తేదీలోగా విజయవాడకు పంపాలన్నారు.

బీఎస్ఎన్ఎల్ జీఎంగా శివశంకర్‌రెడ్డి

అనంతపురం టౌన్: బీఎస్ఎన్ఎల్ అనంతపురం సర్కిల్ జనరల్ మేనేజర్‌గా వై. శివశంకర్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కడప ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఆయనను ఇన్‌చార్జి జీఎంగా నియమించారు. ఇక్కడ జీఎంగా పని చేస్తున్న వెంకటనారాయణ డిసెంబర్ 31న పదవీ విరమణ చేశారు. దీంతో శివశంకర్ రెడ్డిని నియమించారు.

పోలవరంపై దొంగ మాటలను ఒప్పుకోం

- 10న పోలవరం వద్ద సామూహిక సత్యాగ్రహం
- పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి



మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

కళ్యాణదుర్గం: విభజన చట్టం 2018కే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయాలని చెబుతోంది. కేంద్రం నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి చేయాలి. అయితే 2019, 2020 అంటూ రాష్ట్ర ప్రభుత్వం దొంగ మాటలు మాట్లాడుతోందని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక కళ్యాణదుర్గం భవనంలో మంగళవారం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రషీద్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు కేవలం 4 వేల కోట్ల రూపాయాలే విడుదల చేసిందన్నారు. 2019, 2020కు నువ్వు ఉంటావేమయ్యా...అంటూ సీఎం చంద్రబాబును పరోక్షంగా ఎద్దేవా చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో మరింత ఒత్తిడి తీసుకురావడానికి ఈ నెల 7,8,9 ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు పాదయాత్ర చేస్తున్నామన్నారు. అనంతరం ఈనెల 10న ప్రాజెక్టు వద్ద సామూహిక సత్యగ్రహం చేస్తున్నట్లు తెలిపారు. నిర్వాసితులలో ఏ ఒక్కరి కంట్లో నీరు రాకుండా జాగ్రత్తలు తీసుకొని పనులు పూర్తి చేయాలని సూచించారు.

జన్మభూమి కమిటీలెందుకు?

సంక్షేమ పథకాల అమలుకు జన్మభూమి కమిటీలు ఎందుకని ప్రశ్నించారు. తాను వందలాది గ్రామాలకు వెళ్ళాలని.. ఎక్కడ చూసినా ప్రజల్లో సంతృప్తి లేదన్నారు. సీఎం జన్మభూమి కార్యక్రమాలను పండుగలా జరుపుకుంటున్నామని చెబుతున్నారనీ, అయితే ఇంట్లో నలుగురుంటే ఒకరికి వేడి అన్నం... మిగతా వారికి పాచిన అన్నం పెడతావా అని మండిపడ్డారు. పోలీసులను వెంట బెట్టుకుని జన్మభూమిని నడిపే దౌర్భాగ్యం నీకే దక్కిందన్నారు.

జనాగ్రహం

జిల్లావ్యాప్తంగా మంగళవారం ప్రాంభమైన జన్మభూమి- మా వూరు కార్యక్రమం తొలి రోజు మొక్కుబడి తంతుగా సాగింది. పలు చోట్ల జనం కరువయ్యారు. హాజరైన చోట సమస్యలపై అధికారులను నిలదీశారు. గత జన్మభూమిలో సమస్యలపై ఇచ్చిన అర్జీలు ఎందుకు పరిష్కరించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డి.హీరేహాల్ మండలం ఓబుళాపురం గ్రామంలో జరిగిన జన్మభూమిలో నీటి సమస్యపై మంత్రి కాలవ శ్రీనివాసులును గ్రామస్తులు నిలదీశారు. వేల్పుకొండ క్వారీ పనులు నిలిపివేయాలంటూ సోమందేపల్లి మండలం నాగినాయని చెరువు గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామస్తులు బహిష్కరించారు. *అనంతపురం అర్బన్:*

● జన్మభూమి పోస్టర్ల విడుదల



జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి పదిరోజుల పాటు జరగనున్న జన్మభూమి- మా వూరు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ జి.వీరపాండియన్ తెలిపారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో సమాచార శాఖ ఏడీ కె.జయమ్మతో కలిసి జన్మభూమి పోస్టర్లను ఆయన విడుదల చేశారు.



డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురంలో మంత్రి కాలవను నిలదీస్తున్న స్థానికుడు



పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడులో నిర్వహించిన జన్మభూమి సభలో అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు

మరుగుదొడ్డికీ డబ్బులడిగారు

● మరుగుదొడ్ల బిల్లుల కోసం టీడీపీ నాయకులు డబ్బులు వసూలు చేశారంటూ మండల కేంద్రం ఓడీ చెరువులో నిర్వహించిన గ్రామసభలో పలువురు లబ్ధిదారులు ఆరోపించారు. అమడగూరు మండలం పూలకుంట్లపల్లి గ్రామసభలో ఇన్‌పుట్ సబ్సిడీ కోసం అధికారులను రైతులు నిలదీశారు. గోరంట్ల మండలం గంగంపల్లి, వానవోలు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి సభల్లో తాగునీటి, ఇతర సమస్యలపై అధికారులపై ప్రజలు చిందులు తొక్కారు.

భగ్గుమన్న రైతులు

● కాలువ నీటి కోసం రాప్తాడు నియోజవర్గం ముక్తాపురం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో టీడీపీ నాయకులు, అధికారులను మహిళా రైతు పార్వతమ్మ, ఇతర రైతులు నిలదీశారు. నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు గ్రామ సభలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, పింఛన్‌దారులు మాత్రమే హాజరయ్యారు.

గ్రామసభను అడ్డుకుని..

● శింగనమల మండలం తరిమెల గ్రామంలో సమస్యలను పరిష్కరించడం లేదంటూ జన్మభూమిని గ్రామస్తులు అడ్డుకున్నారు. పుట్లూరు మండలం కోమటికుంట్లలో, యల్లనూరు మండలం నీరజంపల్లిలో పింఛను కోసం అధికారులను వృద్ధులు నిలదీశారు.

మండిపాటు

● సమస్యలపై ఏనాడూ స్పందించడం లేదంటూ తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం క్రిష్టపాడు గ్రామంలో జరిగిన సభలో అధికారులపై గ్రామస్తులు మండిపడ్డారు.

పట్టాలు ఎప్పుడిస్తారు?

● ఇంటి పట్టాలు ఎప్పుడిస్తారో చెప్పాలంటూ ఉరవకొండ నియోజకవర్గం బూదగవి గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో అధికారులను ప్రజలు పట్టుబట్టారు. కూడేరు మండలం గొట్కూరులో తాగునీరు, రోడ్ల కోసం, వజ్రకరూరు మండలం గూళ్యపాల్యంలో సమస్యలపై అధికారులను ప్రజలు నిలదీశారు.

గ్రామసభకు వస్తేనే పింఛన్



పింఛన్ కోసం నల్లమాడ పంచాయతీ కార్యాలయం వద్ద వేచి ఉన్న లబ్ధిదారులు

నల్లమాడ: 'జన్మభూమి గ్రామసభకు వస్తేనే పింఛన్ ఇస్తాం.. లేదంటే పింఛన్, పింఛన్ పుస్తకం మా వద్దే ఉంటాయి' అంటూ ఒక రోజు ముందే లబ్ధిదారుల నుంచి బలవంతంగా పింఛన్ పుస్తకాలను అధికారులు లాక్కొన్నారు. గ్రామసభలకు ప్రజలు హాజరు కాకపోవచ్చుననే ఆందోళనలో ఉన్న అధికారులు.. ప్రభుత్వం మెప్పు పొందేందుకు ఈ విధమైన చర్యలకు తెరలేపారు. దీంతో ఎద్దలవాండ్లపల్లి తండాకు చెందిన పలువురు పింఛన్ లబ్ధిదారులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం నుంచి పడిగాపులు కాశారు. మధ్యాహ్నం గ్రామ సభ అయిపోయిన తర్వాత పింఛన్‌లు పంపిణీ చేస్తామంటూ వృద్ధులను మరింత క్షోభకు గురి చేశారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి శంకర్‌నాయుడుని వివరణ కోరగా గ్రామ సభలకు రోజుకు రెండు గ్రామాల ప్రజలను రప్పించే ఉద్దేశ్యంతో ఒకరోజు ముందే పింఛన్ పుస్తకాలు తీసుకొచ్చిన మాట వాస్తవమేనని అంగీకరించారు. ఇదే పరిస్థితి చారుపల్లి, యర్రవంకపల్లి గ్రామాల్లో పింఛన్‌దారులు ఎదుర్కొన్నారు.

మంత్రి కాలవకు చేదు అనుభవం

● రాయదుర్గం నియోజకవర్గం డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో తాగునీటి సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారంటూ మంత్రి కాలవ శ్రీనివాసులుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు వేడుకున్నా పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. 'సమస్యలు పరిష్కరిస్తాం చెప్పండి అంటూ ఇప్పుడు వస్తారా' అంటూ మంత్రిని గ్రామానికి చెందిన సిద్దన గౌడ్ నిలదీశారు. మరుగుదొడ్డి లేక ఇబ్బంది పడుతున్నా పట్టించుకోవడం లేదని మంత్రితో గ్రామ పాఠశాల విద్యార్థులు మొరపెట్టుకున్నారు.

సమాధానాలు కరువు

● గుత్తి మునిసిపాలిటీ పరిధిలోని చట్నేపల్లిలో రోడ్లు, పింఛన్లు, పక్కా గృహాలు, ఇతర సమస్యలపై జన్మభూమి గ్రామ సభలో అధికారులను నాగరాజు, నారాయణరాయల్, వెంకటరాముడు, వార్డు ప్రజలు నిలదీశారు. కొద్దిసేపటి తరువాత వచ్చిన మునిసిపల్ చైర్‌పర్సన్ తులసమ్మపై సైతం ప్రశ్నలతో విరుచుకుపడ్డారు. గతంలో ఇచ్చిన అర్జీలు పరిష్కరించకుండా మళ్లీ ఎందుకొస్తున్నారంటూ మండిపడ్డారు.

నిరసనల మధ్య

● అనంతపురం నగరం ఒకటో డివిజన్‌లో జరిగిన వార్డు సభలో సమస్యలపై ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూపని వైఎస్ఆర్‌సీపీ డివిజన్ కన్వీనర్ హనుమంతు, నాయకులు ఇసాక్, అజీజ్, కాలేషా తదితరులు అడ్డుకుని నిరసన తెలిపారు. గత జన్మభూమి కార్యక్రమంలో అందజేసిన అర్జీల్లో ఏ ఒక్కటీ పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సభ మధ్యలో ధర్నా

● పక్కాఇళ్లు, పింఛన్లు మంజూరు చేయలేదంటూ కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం ఎనుమలదొడ్డిలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో వైఎస్సార్‌సీపీ నాయకులు భీమలింగ, ఖాసీం, ప్రజలు ధర్నా నిర్వహించారు. రేషన్ సక్రమంగా పంపిణీ చేయడం లేదంటూ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరిని కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామంలో టీడీపీ వార్డు సభ్యుడు హనుమన్న నిలదీశారు.

పోలీసుల బందోబస్తు నడుమ

● కరెంట్, పింఛన్ తదితర సమస్యలపై మడకశిర నియోజకవర్గం రొళ్ల మండలం హొట్టెబెట్ట జన్మభూమి గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీశారు. మడకశిర మండలం చందకచర్లలో పోలీసుల బందోబస్తుతో జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టాల్సి వచ్చింది. దీంతో ప్రజలు సమస్యలను చెప్పుకోలేకపోయారు.



అనంతపురంలో ఎమ్మెల్యే ప్రసంగాన్ని అడ్డుకుంటున్న మైనార్టీ నేతలు



చెట్నేపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ తులశమ్మతో వాగ్వాదం



● విద్యార్థులే దిక్కు!

పుట్టపర్తి నగర పంచాయతీ పరిధిలోని 2వ వార్డులో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి విద్యార్థులే పెద్ద దిక్కుగా నిలిచారు. అధికారులు ఏర్పాటు చేసిన గ్రామసభకు ప్రజలు ఎవరూ రాకపోవడంతో అప్పటికప్పుడు విద్యార్థులను రప్పించుకుని మమ అనిపించేశారు. పరువు కాపాడుకునేందుకు సభ నుంచి స్థానిక ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి హడావుడిగా వెళ్లిపోయారు. నగర పంచాయతీ మాజీ చైర్మన్ పీసీ గంగన్న, డీటీ ప్రకాష్ రావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. – పుట్టపర్తి అర్బన్

Praja Sankalpa Yaatra



అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..


అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరు
అడుగ


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పదమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ

సమస్య

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య

“నేను పుట్టు గుడ్డివాడిని. జ
కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న
తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ
సామి గొంతు వింటే సాలనుకున్నా
నాడు. నాతో మాట్లాడినాడు. నా బ
ఇంతకన్నా ఏం కావాలి సామీ..” అ
చెందిన దేశయ్య తన సంతోషాన్ని
తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డ
నేత కోసం ఎదురు చూస్తున్నాడు..
హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు
ఆనందానికి లోనయ్యారు.



...దంపప్పను స్వీకరిస్తూ..



ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు



ధైర్యాన్నిస్తూ..

కష్టాలు తెలుసుకుంటూ..



వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి



...గని

...ులు

అన్నదాత నవ్వాలి..

కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న



...లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

• ఆనంద హేల



వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

• మమతానురాగం



జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు



ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..



అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

తీపి జ్ఞాపకం



జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు



కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం



జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

...సంతోషం!

...నాల బాధల్ని తెలుసు... వస్తా ఉండాడని ...డలేను. కనీసం ఆ ... కానీ అన్న నన్ను తాకి ...గోగులు అడిగినాడు. ...అంటూ వాల్మీకిపురానికి ...వ్యక్తంచేశారు. ఆయన ... పక్కన నిలబడి జన... ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో...కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని



పరిహారం ఇవ్వలేదన్నా



‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలిసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.



చీడపీడల నివారణకు శీతాకాల యాజమాన్యం

- ఖరీఫ్, రబీ పంటల్లో తెగుళ్లు నివారించుకోవాలి
- ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.రవీంద్రనాథరెడ్డి





ప్రత్తి, కంది, దానిమ్మ పంటలు

అనంతపురం అగ్రికల్చర్ :

శీతాకాల యాజమాన్యంతో చీడపీడలు నివారించుకోవచ్చని, దిగుబడులు పెంచుకోవచ్చని రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. రవీంద్రనాథరెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ సాధినేని మల్లీశ్వరి, డాక్టర్ జి.నారాయణస్వామి సూచించారు. పగలు, రాత్రి ఉష్ణోగ్రతల నమోదులో హెచ్చుతగ్గులు ఉండటం, శీతల వాతావరణం నెలకొంది. దీంతో సాగులో ఉన్న వివిధ పంటలకు ఆశించిన చీడపీడలు, తెగుళ్ల నివారణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు రైతులకు తెలియజేశారు. రబీలో సాగు చేసిన వేరుశనగ, పప్పుశనగ, వరి అలాగే ఖరీఫ్‌లో వేసిన కంది, పత్తి పంటలు, దానిమ్మ, మామిడి లాంటి పండ్ల తోటల్లో అధిక దిగుబడికి సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

వాతావరణ సమాచారం

ఈనెల 3 నుంచి 7వ తేదీ వరకు ఎలాంటి వర్షసూచన లేదు. పగటి ఉష్ణోగ్రతలు 32 నుంచి 33, రాత్రిళ్లు 17 నుంచి 18 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. గాలిలో తేమ ఉదయం 62 నుంచి 69, మధ్యాహ్నం 42 నుంచి 49 శాతం మధ్య ఉండొచ్చు. ఆగ్నేయ గాలులు గంటకు 7 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది.

పంటల యాజమాన్యం ఇలా ..:

- పప్పుశనగకు ఆశించిన పచ్చపురుగు, రబ్బరు పురుగు నివారణకు 1 మి.లీ నొవాల్యురాన్ లేదా 1.5 గ్రాములు థయోడికార్బ్ లేదా 0.2 మి.లీ రైనాక్సీపైర్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. ఎక్కడైనా బెట్టకు గురైన ప్రాంతాల్లో నీటి సదుపాయం ఉంటే ఒక తడి ఇచ్చుకుంటే దిగుబడి పెరుగుతుంది.
- రబీలో నీటి వసతి కింద సాగు చేసిన వేరుశనగ పంటకు పూత సమయంలో 200 కిలోల జిప్సం మొదళ్ల దగ్గర వేసి మట్టిని ఎగదోయాలి. మిగతా ఎరువులతో పోల్చుకుంటే జిప్సం చాలా తక్కువ ధరకే లభించడంతో పాటు దాని వల్ల పంటకు చాలా ఉపయోగం ఉంటుంది. వేరుశనగలో అక్కడక్కడ రసంపీల్చు పురుగులు ఆశించి నష్టం కలిగిస్తున్నాయి. నివారణకు ఎకరాకు 40 గ్రాములు థయోమిథాక్సామ్ లేదా 400 మి.లీ డైమిథోయేట్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- వరికి ఆశించిన సుడిదోమ నివారణకు 1.6 మి.లీ బుప్రోఫ్రేజీన్ లేదా 2 మి.లీ ఎతోఫెన్ప్రోప్స్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. జింకులోపం ఎక్కువగా ఉన్నందున 2 గ్రాములు జింక్‌సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. అక్కడక్కడ ఆకుముడుత పురుగు ఉన్నందున 2 మి.లీ క్లోరిఫైరిఫాస్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- కంది పంటలో పచ్చపురుగు, మారుకామచ్చల పురుగులు నివారణకు 2.5 మి.లీ క్లోరిఫైరిఫాస్ లేదా 1 మి.లీ నొవాల్యురాన్ లేదా 0.2 మి.లీ ఫ్లూబెండమైడ్ + 1 మి.లీ నువాన్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- పత్తిలో గులాబీరంగు కాయతొలచు పురుగు నివారణకు 2 మి.లీ క్వినాల్‌ఫాస్ లేదా 2.5 మి.లీ క్లోరిఫైరిఫాస్ లేదా 1 గ్రాము థయోడికార్బ్ లేదా 2 మి.లీ ప్రొపినోఫాస్ లీటర్ నీటికి కలిపి 7 నుంచి 10 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారీ చేసుకోవాలి.
- దానిమ్మలో బ్యాక్టీరియా మచ్చతెగులు, శిలీంద్రపు తెగుళ్లు సోకే అవకాశం ఉన్నందున తెగుళ్లు సోకిన కొమ్మలు, కాయలు ఏరివేసి నాశనం చేయాలి. తర్వాత 1 గ్రాము కార్బండిజమ్ + 0.5 గ్రాములు స్ట్రెప్టోసైక్లిన్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. వారం రోజుల తర్వాత రెండోసారి 1 శాతం బోర్డోమిశ్రమాన్ని పిచికారీ చేసుకోవాలి.
- రాత్రి ఉష్ణోగ్రతలు కాస్త తగ్గడంతో మామిడిలో పూత వచ్చేందుకు అనుకూలం. నీటి వసతి ఉన్న మామిడి తోటలకు పాదుల్లో తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా పూమొగ్గలు ఉత్తేజమై పూత త్వరగా వచ్చే అవకాశం ఉంది.

కళను వెలికితీసేందుకే

సాంస్కృతిక ప్రదర్శనలు

- జేసీ–2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్





హాజరైన కళాభిమానులు (ఇన్‌సెట్) కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జేసీ

అనంతపురం కల్చరల్ :

సాంకేతిక విజ్ఞానంతో పోటీ పడుతున్నా, సంస్కృతీ సంప్రదాయాలను ఎన్నటికీ మరువరాదని, కళను వెలికితీసేందుకే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు జేసీ–2 సయ్యద్ ఖాజామొహిద్దీన్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక కృష్ణ కళామందిరంలో జన్మభూమి సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేసిన కళా ప్రదర్శనలకు జేసీ–2తో పాటు డీఈవో జనార్ధ నాచారి, సర్వశిక్షా అభియాన్ పీవో సుబ్రమణ్యం, పౌర సంబధాల శాఖ ఏడీ జయమ్మ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై, ప్రసంగించారు. సాంస్కృతిక ప్రదర్శనలు మన సంస్కృతిని ప్రతిబింబించడమే కాకుండా మనిషిలో దాగున్న కళా ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయన్నారు. జన్మభూమి–మా ఊరు కార్యక్రమం సందర్భంగా 10 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం నృత్యకళానిలయం, కేజీవీబీ కూడేరు, శాస్త్రీయ నాట్యాచార్యులు ప్రసాద్, రాజశేఖర్ బృందాలు అద్భుత కళా ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

జాతీయ వైద్య కమిషన్ బిల్లును రద్దు చేయాలి



నిరసన తెలియజేస్తున్న ఐఎంఏ నేతలు

అనంతపురం న్యూసిటీ : లోక్‌సభలో ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లును తక్షణం రద్దు చేయాలని ఐఎంఏ నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఐఎంఏ నేతలు మంగళవారం నగరంలో నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక ఐఎంఏ హాల్ నుంచి తెలుగుతల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. 12 గంటల పాటు ఐఎంఏ నేతలు ఓపీ సేవలకు దూరంగా ఉన్నారు. ఐఎంఏ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అచ్యుత ప్రసాద్, మనోరంజన్ రెడ్డి బిల్లు ఏర్పాటైతే వైద్య వృత్తి మాఫీయాగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అవినీతిలో కూరుకుపోయిందని రద్దు చేస్తున్నారన్నారు. రాజకీయ పార్టీలతో ముడిపడే విధంగా 25 మంది నాన్ మెడికల్ వ్యక్తులతో పనిచేసే జాతీయ వైద్య కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎంఏ నేతలు డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కొండయ్య, డాక్టర్ సుదీంద్ర, డాక్టర్ అంజనీకుమార్, డాక్టర్ కేశన్న, డాక్టర్ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

వేరుశనగ కొనుగోళ్లు ఎప్పుడో?

- కొనుగోలుచేసిన కాయలు తరలించకపోవడంతో గోడౌన్లు ఫుల్
- కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు



అనంతపురం మార్కెట్‌యార్డు కొనుగోలు కేంద్రం వద్ద నిలిపేసిన కొనుగోళ్లు

అనంతపురం అగ్రికల్చర్: అనంతపురం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన కేంద్రంలో వేరుశనగ కొనుగోళ్లు నాలుగు రోజులుగా నిలిపేశారు. మంగళవారం కూడా కాటాలు బయటకు తీయలేదు. కొందరు రైతులు నాలుగైదు రోజులుగా వేరుశనగకాయలు వేసుకువచ్చి ఇక్కడే పడిగాపులు కాస్తున్నారు. పల్లెల్లో పనులు వదిలేసుకొని ఇక్కడ ఉండాల్సిన పరిస్థితి కల్పించాలని రైతులు మండిపడుతున్నారు. మూడు నెలల పాటు నిరంతరాయంగా వేరుశనగకాయలు పడుతామన్న మంత్రులు, కలెక్టర్, నాఫెడ్, ఆయిల్‌ఫెడ్ అధికారులు గొప్పలు చెప్పి ఇలా మధ్యలో ఆపేయడంపై పెదవి విరుస్తున్నారు. ఇప్పటివరకు పట్టిన వేరుశనగ కాయలు ఇతర ప్రాంతాలకు తరలించడంలో జాప్యం చేస్తుండటంతో ఉన్న గోదాములు ఫుల్ కావడంతో కొనుగోళ్లు ఆపేయడం మినహా ఏమీ చేయలేమని నిర్వాహకులు చెప్తున్నారు.అనంతపురంతో పాటు మరో మూడు కేంద్రాల్లో ఇలాగే కొనుగోళ్లు నిలబెట్టడంతో రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది. చాలా మంది రైతులు ప్రభుత్వాన్ని నమ్ముకోలేక తక్కువ ధరైనా ఫరవాలేదు, నష్టపోయినా ఇబ్బంది లేదంటూ బయట అమ్ముకుంటున్న పరిస్థితి నెలకొంది. ప్రకటించిన ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేసిన 18 కేంద్రాల ద్వారా 1.60 లక్షల క్వింటాళ్లు కొనాల్సిన అధికారులు లక్ష క్వింటాళ్లు కూడా కొనకుండా మందకొడిగా సాగిస్తుండటంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 12 వేల మంది రైతులు శ్యాంపిల్స్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోగా అందులో సగం మంది రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇబ్బందిగా ఉంది



శ్యాంపిల్స్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకొని అమ్మేందుకు వేరుశనగ తీసుకొచ్చాం. గోడౌన్లు ఖాళీగా లేవని కొనుగోలు చేయడం లేదని చెప్తున్నారు. మూడు రోజులుగా ఇక్కడే నెట్ వేసుకొని పడిగాపులు కాస్తున్నాం. ఎప్పుడనేది కచ్చితంగా చెప్పడంలేదు. ఇళ్ల వద్ద పశువులు, కంది కోత పనులు ఉన్నాయి. రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు. నాతో పాటు మరో పది మంది వరకు ఇక్కడే నెట్లు వేసుకొని రాత్రింబవళ్లు కాపలా ఉంటున్నారు.

– వై.ప్రభాకర్, రైతు, కొండాపురం, బుక్కరాయసముద్రం

నాయీబ్రాహ్మణుల హక్కుల కోసం ఉద్యమిద్దాం

అనంతపురం టౌన్ : నాయీబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాయీబ్రాహ్మణుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నాయీ బ్రాహ్మణ మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను ఏమాత్రమూ నేరవేర్చ లేదన్నారు. కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ.200 కోట్లు బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న నాయీ బ్రాహ్మణుల హక్కుల సాధన కోసం విజయవాడ బెంజ్ సర్కిల్‌లో నిర్వహించే మహాసభకు నాయీ బ్రాహ్మణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, డిష్ శీనా, విజయభాస్కర్, నాగరాజు, మల్లికార్జున, ఓబిలేసు, అశోక్, శివశంకర్, చంద్రతోపాటు పలువురు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

జగన్‌కు కాంగ్రెస్ నేత ఖాసీంఖాన్ మద్దతు

కదిరి: ప్రజాసంకల్ప యాత్ర చేపట్టిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గతంలో కాంగ్రెస్ తరపున హిందూపురం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన లయన్ పి.ఖాసీంఖాన్ మద్దతు తెలియజేశారు. సోమవారం ఆయన చిత్తూరు జిల్లాలో వైఎస్ జగన్‌ను కలిసి తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఇకపై తాను వైఎస్సార్‌సీపీ అభివృద్ధి కోసం పనిచేస్తానని చెప్పారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి పాదయాత్ర చేపట్టి సీఎం ఆయ్యారని, నేడు అదే తరహాలో తనయుడు జగన్ పాదయాత్ర కొనసాగుతోందన్నారు. వైఎస్ హయాంలోనే మైనార్టీలకు న్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలంతా వైఎస్ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.



జగన్‌ను కలిసిన కాంగ్రెస్ నేత ఖాసీంఖాన్

సాక్షి క్లాసిఫైడ్స్



SITES / PLOTS FOR SALE

■ సైట్స్/ప్లాట్స్ KIA మోటార్స్ దగ్గరలో BEL ఎదురుగా నేషనల్ హైవే ప్రక్కన DTCP అప్రూవ్డ్, బ్యాంకు లోన్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. రిజిస్ట్రేషన్‌కు సిద్ధంగా ఉన్నవి. సంప్ర॥ 7676100009, www.royalprovince.com [A-3883]

ప్రగతి రియల్ ఎస్టేట్

■ ATP టౌన్‌కి 6 కి.మీ. లోపు అన్ని రకాల ఇండ్లు, స్థలాలు అపార్ట్‌మెంట్స్ అర్జెంట్‌గా అమ్మబడును / కొనబడును. మీ బడ్జెట్‌లో స్థలం చూపించి క్వాలిటీతో ఇల్లు / కాంప్లెక్స్‌లు నిర్మించి ఇవ్వబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కల్పించబడును. 9491429708. [A-827]

బాడుగకు ఇవ్వబడును

■ ATP, కోవూరు నగర్, విద్యారణ్య స్కూల ప్రక్కన, తూర్పు ముఖము, మొదటి అంతస్తు, డబుల్ బెడ్ రూం (అటాచ్డ్ బాత్), పార్కింగ్ వసతి కలిగిన ఇల్లు, ఆఫీస్ / ఫ్యామిలీలకు ఇవ్వబడును. సంప్ర: 9573487517, 9849688706. [A-3875]

HOUSE FOR SALE

■ అపార్ట్‌మెంట్ ధరలకే ఇండిపెండెంట్ ఇండ్లు, తారు రోడ్లు, ఇరువైపులా చెట్లు, వీధిలైట్లు, డ్రైనేజి, నీటివసతితో కూడిన సదుపాయాలతో 100% వాస్తు, మోడ్రన్ ఎలివేషన్స్‌తో 50 ఇండ్ల గృహసముదాయము. ATP-కళ్యాణదుర్గం రోడ్‌లో కలదు. సంప్ర॥ 9063552577, 8978672705. [A-3880]



బాడుగకు కావలెను

■ అనంతపురం నగరంలో Skill Development Training Centre కొరకు 100 మంది విద్యార్థులు ఉండుటకు School (or) College Building బాడుగకు కావలెను. Contact : 9550970818, 8919704962 [A-3895]



PHYSICS TUITIONS

■ PHYSICS - TUITION చెప్పబడును. Basics in Physics & Chemistry Objectives for NEET, JEE & I.P.E. also. Cont: 9154427264, 6281650379. [A-599353]

EDUCATION

■ 2 సం॥రాల B.Ed సీటు కేవలం రూ॥ 25,000 మాత్రమే D.Ed సీటు (TTC) కేలవం 35,000 మాత్రమే. సంప్ర: సెల్ : 9000071144, 9908804343, 9059143 961 [C-0885375]




GOLD FINANCE

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6124]

BUSINESS OFFER



■ శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

■ మెట్రో ఎంటర్‌ప్రైజెస్ః తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మిషన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 9885604905 [G-676397]

AYURVEDIC



■ సిగరెట్టు, మందు త్రాగడం మానిపించటానికి, ఆయుర్వేద మందులు లభించును. సంప్ర॥ అమూల్య కేరళ ఆయుర్వేదం, అరవిందనగర్, అనంతపురం. సెల్ : 9440785957. [A-3870]

AYURVEDA

■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]



BEAUTY CARE



■ సున్నిపిండి సోప్, హెయిర్ రిమూవర్ ఆయిల్, ఫరెవర్,క్లాసిక్ బ్యూటీక్రీం,వాటర్ హైర్ ఆయిల్స్,స్త్రీల చెస్ట్ ఫిట్ ఆయిల్స్(450/-), ఆర్థిక స్తోమత కల్గిన ఏరియా డీలర్: 9866966117. [T-0890598]



WANTED

■ అనంతపురం నందు Max Life అడ్వయిజర్స్ కావలెను. జీతం: 10 వేలు + కమీషన్, Age : 26 M/F, వ్యాపారులు, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు. సంప్ర: 7799903666, 7013780225. [A-599354]

■ అనంతపురంలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. Q: 10th to డిగ్రీ. జీతం: 6 వేలు – 10 వేలు. సెల్ : 7075684251, 7075351714. [A-599351]

■ ఉద్యోగాలు: అనంతపురం, ధర్మవరంలో YMMC కంపెనీలో10th, ఇంటర్,డిగ్రీ,28 సం. లోపు యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కలవు.నో ఫీ, రూం ఫ్రీ. 8688427370. [T-0890794]

■ NMMకంపెనీATPలోనిగుంతకల్,కళ్యాణ దుర్గం, హిందూపురం,కదిరి,తాడిపత్రిల్లో క్రొత్త బ్రాంచ్‌లకు 10th-డిగ్రీP/Fయువతీ,యువకులు కావలెను. జీః 10వేలుఆపైన,నోఫీ,రూంఫ్రీ,కదిరి, 8179527377. [T-0890795]

■ సోలార్ కంపెనీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 15 వేలు + రూం ఫ్రీ. ఇంటర్వ్యూ: 4,5-01-18, సంప్ర: నవత ట్రాన్స్‌పోర్ట్ opp: విద్యుత్ భవన్, కొత్త బస్టాండ్ కర్నూలు. 70327 82366. [L-700551]

■ బ్యూటిషియన్ మరియు మెడికల్ స్టోర్‌లో పని చేయుటకు మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర॥ అమూల్య కేరళ ఆయుర్వేదం, అరవిందనగర్, అనంతపురం. సెల్ : 9440785957. [A-3871]

■ ప్రముఖ సంస్థలో పని చేయుటకు యువతీయువకులు మంచి సువర్ణ అవకాశం. ఆకర్షణీయమైన జీతం. అందరూ అర్హులే. సంప్ర: 7032699299. [M-598535]

■ జిల్లాలోని Ltd కంపెనీలకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+భోజనం ఫ్రీ Ph: 96406 56625, 96407 05668 [G-549]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ పెస్ట్ కంట్రోల్ కంపెనీలో పనిచేయుటకు పురుషులు కావలెను. Area: Hyd., Sal: 8,000/-+ రూమ్ + మీల్స్ బస్ పాస్ సౌకర్యం. డ్యూటీ: 12 గంటలు. Cont: 9652702424. [H-684353]

■ (డియస్ఎ) ప్రైవేట్ బ్యాంకింగ్‌లలో పనిచేయటానికి యువతి/ యువకులు కావలెను. విద్యార్హత: ఏదైనా డిగ్రీ జీతం రూ.12,500 నుండి 20,000 వరకు. సంప్రదించండి: 8951603277. [QA-19347]

■ వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్రః 99488 50862, 99488 50896 [G-628]

■ Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■ అనంతపురం నందు పని చేయుటకు సెక్యూరిటి సూపర్‌వైజర్ కావలెను. ఎత్తు: 5.6', Q: 10th P/F. వయస్సు : 40-45, నగర వాసులకు మాత్రమే. సంప్ర: సెల్ : 8341006131, 9440087632. [A-821]

■ సిద్దప్ప జ్యువెలరి, పాతవూరు షాపు నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. జీతం: 6 వేలు. వర్క్ టైమ్ : 10 am - 2 pm & 3-30 - 8-30 pm. ATP. Cont : 9440011394, 7569281888 [A-826]

■ శ్రీ సాయిరాం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనంతపురం (లోకల్) నందు జాబ్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ రిసెప్షనిస్ట్స్, టెలికాలర్స్, Tally ఆపరేటర్స్, సూపర్‌వైజర్, సేల్స్ బాయ్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీచర్స్, వార్డెన్స్ కావలెను. Qua : 10th to P.G. సంప్ర॥ రాజు రోడ్డు, ATP. Cell: 8977578478 [A-3897]

■ తాడిపత్రి, గుత్తి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, యాడికి చుట్టుప్రక్కల అన్ని గ్రామాల వారీగా రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. కమీషన్ + ఇన్సెంటీవ్స్ + భోజన సదుపాయం కల్పించబడును. రిటైర్డ్ ఉద్యోగులు, పోస్టల్ / LIC ఏజెంట్స్ & నిరుద్యోగులకు సువర్ణావకాశం. సంప్ర॥ 7013623545, 9347325599. [A-3884]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

భవిష్యత్ వైఎస్సార్‌సీపీదే

- అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి
- పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరిక



పార్టీలో చేరిన వారితో వైఎస్సార్ సీపీ నాయకులు

అనంతపురం టౌన్: భవిష్యత్ వైఎస్సార్‌సీపీదేనని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోపు వైఎస్సార్ సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కార్యకర్తలకు అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని 22వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులు లలిత, ఉపేంద్ర, సందీప్‌తో పాటు 30 మందికి పైగా ఆ పార్టీ కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక హామీలు గుప్పించి మోసం చేసిన చంద్రబాబు పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. అనంతపురం నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత దివంగత నేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పీఏబీఆర్ డ్యాం నుంచి నగరానికి తాగు నీటిని తీసుకొచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం టీడీపీ ప్రజా ప్రతినిధులు అనంత అభివృద్ధిని మరచి ఆధిపత్యం కోసం ఘర్షణ పడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అపద్ధపు హామీలతో సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రకు వస్తున్న ఆదరణను చూడలేకే టీడీపీ నేతలు చౌకబారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అనంతపురం నియోజకవర్గ సమన్వయకర్త నదీం అహ్మద్, సీనియర్ నాయకులు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైవీ శివారెడ్డి, నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి, యువజన, విద్యార్థి, మహిళా విభాగం నగర అధ్యక్షులు వాసగిరి నాగ్, మారుతి ప్రకాష్, కృష్ణవేణి, కార్పొరేటర్లు గిరిజమ్మ, జానకి, కేఎల్ దేవి, పార్వతమ్మ, ట్రేడ్ యూనియన్ నాయకులు కొర్రపాడు హుస్సేన్‌పీరా, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, నాయకులు పసుపుల బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూసిటీ: మున్సిపల్ ఆర్డీ కార్యాలయంలో మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను ఆర్డీ రవీంద్రబాబు మంగళవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎంటీఎఫ్ నేతలు ఆర్డీని కోరారు. ఎంటీఎఫ్ నేతలు రమేష్, రామానాయక్, ఓబులేసు, హెచ్‌ఎంలు కాంతిరాజు, కుమారస్వామి, గోవర్ధన్, హుస్సేన్‌ఖాన్, జయరాం, బాలాజీ, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపుల్ తలాఖ్ బిల్లు విరుద్ధం

అనంతపురం కల్చరల్: భారత రాజ్యాంగానికి, ఇస్లామియా షరియత్‌కు ట్రిపుల్ తలాఖ్ పూర్తిగా విరుద్ధమని జామాతే ఇస్లామి హింద్ నగర అధ్యక్షులు ఎం.రఫీ విమర్శించారు. మంగళవారం ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్రిపుల్ తలాఖ్ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఆర్టికల్ 14, 15, 25కు కూడా ఈ బిల్లు వ్యతిరేకమన్నారు. కేంద్ర ప్రభుత్వం బేషరత్తుగా బిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

న్యాయం చేయండి

అనంతపురం రూరల్: కురుగుంట పొలం సర్వే 95–3లో గల ప్రభుత్వ భూమికి ఎన్‌వోసీలు సృష్టించి పేదలకు విక్రయించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నాయీబ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెనకచర్ల బాలయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ తహసీల్దార్ భరత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నరసింహులు, నరసింహమూర్తి, గోవిందు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

అనంతపురం: నగరంలోని రుద్రంపేటకు చెందిన దాదాపీర్ అనే యువకుడిపై మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. బాధితుడు దాదాపీర్ తెలిపిన వివరాల మేరకు ఇంట్లో ఉన్న తనను అకారణంగా కొందరు దాడి చేశారని ఫిర్యాదు చేశారు. గాయాలపాలైన బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో గోదా రంగనాథుల పూజలు

అనంతపురం కల్చరల్: ధనుర్మాస వ్రతాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్థానిక పాతూరులోని దత్తాత్రేయస్వామి ఆలయంలో శ్రీగోదా రంగనాథుల పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ నిర్వాహకులు అప్పా సుధీర్ నేతృత్వంలో గోదారంగనాథులకు విశేష అలంకార సేవలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి వరకు నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు సాగుతాయన్నారు. శృంగేరీ శారదా మఠం ఆధ్వర్యంలోని దత్తాత్రేయాలయంలో ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

‘నెట్’లో మెరిసిన విద్యార్థులు



డి. జ్ఞానానంద రెడ్డి

ఎస్కేయూ: జాతీయ అర్హత పరీక్ష (నెట్)లో ఎస్కేయూ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. డిగ్రీ లెక్చరర్ల ఉద్యోగ అర్హత పరీక్ష రాయడానికి, వర్సిటీల్లో పీహెచ్‌డీ పరిశోధనకు, జూనియర్ రీసెర్చ్‌ఫెలోషిప్ (జేఆర్‌ఎఫ్) పొందేందుకు నిర్వహించిన ఈ పోటీ పరీక్షల్లో ఎంపీఈడీ, తెలుగు విభాగాల్లో విద్యార్థులు గణనీయమైన ప్రగతి సాధించారు. అలాగే సోషల్ వర్క్ విభాగంలో జ్ఞానానంద రెడ్డి, తెలుగు విభాగంలో జి. బాలకృష్ణ ఉత్తీర్ణులయ్యారు.

ఉద్యోగి కుటుంబానికి చేయూత

ఎస్కేయూ: అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన ఎస్కేయూ ఉద్యోగి బాబు నారాయణ కుటుంబానికి చేయూత నిచ్చేందుకు ఎస్కేయూ బోధనేతర సంఘం ఆర్థిక వితరణ అందించింది. ఉద్యోగుల ఒక్క రోజు జీతం మొత్తాన్ని రూ.1 లక్ష ఆర్థిక సాయంగా ప్రకటించింది. ఈ చెక్కును బాధిత కుటుంబసభ్యులకు మంగళవారం ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కె.రాజగోపాల్, రిజిస్ట్రార్ సుధాకర్ బాబు అందచేశారు. కార్యక్రమంలో బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, జనరల్ సెక్రెటరీ ఎన్. కేశవ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎన్.నాగయ్య, తిమ్మప్ప, లక్ష్మీకరబాబు, కేవీ రమణా రెడ్డి, ఎన్. నరసింహులు, టి. వెంకటేశ్ పాల్గొన్నారు.

నిలదీతల నడుమ జన్మభూమి

అనంతపురం రూరల్: ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం కందుకూరు, ఇటుకలపల్లి, సోమలదొడ్డి గ్రామాలలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలు ప్రజల నిరసనలు, నిలదీతల మధ్య మొదలయ్యాయి. సమస్యలు పరిష్కరించలేనప్పుడు జన్మభూమి కార్యక్రమాలెందుకు అంటూ అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీశారు. కందుకూరులో సంక్షేమ పథకాల లబ్ధి చేకూరడం లేదని తహసీల్దార్ అన్వర్ హుస్సేన్‌ని నిలదీశారు. జన్మభూమి కమిటీ సభ్యుల సిఫారసులకు ఎలా తలొగ్గుతారంటూ మండిపడ్డారు. గత జన్మభూమి కార్యక్రమంలో పింఛన్ల కోసం 95 మంది దరఖాస్తు చేసుకుంటే ఐదుగురికి మాత్రమే మంజూరు చేయడం వెనుక అంతర్యమేమిటని వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యుడు గోవిందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్‌సీఐ గోడౌన్‌ను ప్రభుత్వం మూసివేయడంతో హమాలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మల్లికార్జున పేర్కొన్నారు. ఇటుకలపల్లిలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొనేందుకు స్థానికులు విముఖత వ్యక్తం చేశారు. భర్త చనిపోయి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా పింఛన్ మంజూరు చేయకుండా నాలుగేళ్లుగా తిప్పుకుంటున్నారని శిరిగిరి నారాయణమ్మ వాపోయారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

అనంతపురం

నీలిమ	- రాజాది గ్రేట్
ఎస్వీ సినీమాక్స్	- ఎంసీఏ
త్రివేణి	- టైగర్ జిందాహై
తరంగణి	- ఒక్క క్షణం
తేజస్విని	- జవాన్
శాంతి	- హలో
సుధ	- 2 కంట్రీస్
గౌరి	-జుమాన్‌జీ
గంగ	- ఒక్క క్షణం
గాయత్రి	- 2 కంట్రీస్
గౌతమి	-ప్రాజెక్టు జడ్

కుట్టు మిషన్ల పంపిణీ

అనంతపురం: నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైవీ శివారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో సుమారు 370 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకునే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గిరిజమ్మ, జానకి, బాలాంజనేయులు, పక్కీరమ్మ, మహిళా విభాగం నాయకురాళ్లు శ్రీదేవి, షమీమ్, మునీరా నాయకులు సాధిక్, భాస్కర్, మధు, రమణ, లక్ష్మన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక:

నగరంలోని చంద్రబాబునగర్‌కు చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైవీ శివారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మంగళవారం ఆయన స్వగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో అంజి, మస్తాన్, భాస్కర్, ప్రసాద్, గంగన్న, వెంకటేష్‌నాయక్, అరుణ్‌కుమార్, ఖాజా, హుసేన్, రోషన్, షాహిర్‌జిలాన్, వేణుగోపాల్, రామాంజి, సలీం, జాఫర్, వెంకటకృష్ణ, షాషావలి, సుభహాన్, పక్కీరప్ప తదితరులకు శివారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతుందని భావించే పార్టీలో చేరుతున్నారని స్పష్టం చేశారు.



కుట్టుమిషన్‌ను అందజేస్తున్న వైవీ శివారెడ్డి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వై.వి.శివారెడ్డి

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

సరూప త్రిభుజాలు


సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే
ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)
$\angle BQP = \angle BDC = 90^\circ$
కో.కో. నియమం ప్రకారం
ΔPQB ~ ΔCDB అవుతుంది.
అప్పుడు
$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా
ΔPQD~ΔABD
అని చూపొచ్చు. అప్పుడు
$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)
1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$
$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$
$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$
$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= $4x$–3, AE=$8x$–7, BD= $3x$–1, CE= $5x$–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.




పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)

'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'


లంబకోణ త్రిభుజం ΔABCలో
∠B =90^0 అయితే..
$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు


1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..
దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.
నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.
పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం
AC = x మీ. అనుకుంటే..
పటం నుంచి AE = 24 మీ.,
CE = CD–DE =12 – 5 = 7 మీ.
లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం
$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$
$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$
∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.


2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.





జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి
$(AQ)^2=(AC)^2 + (QC)^2$,
$(BP)^2 = (BC)^2 + (CP)^2$
$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$
$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$
$= AB^2 + PQ^2$
(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$,
$PQ^2= PC^2+ QC^2$)

3.




పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..
$(AC)^2+(BD)^2 =$
$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$
రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి
$(AC)^2+(BD)^2=$
$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$
$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$
$\Rightarrow 576+100 = 4(AB)^2$
$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$
∴ AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)




AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,
AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.
13 సెం.మీ. పొడవున్న భుజానికి




గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.
ΔABC వైశాల్యం$= \frac{1}{2}$ భూమి × ఎత్తు
$= \frac{1}{2} \times BC \times AC = \frac{1}{2} \times 5 \times 12 = 30cm^2$
ΔABC వైశాల్యం$= \frac{1}{2}$ భూమి×ఎత్తు
$= \frac{1}{2} \times AB \times CD = \frac{1}{2} \times 13 \times p$
$\Rightarrow \frac{1}{2} \times 13 \times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$
= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి
i) pc= ab,
ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



డీఎస్సీ
ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: **(AP TET - 2015)**

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive


8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి



పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





టీబీ డ్యాం నీటి మట్టం



ప్రస్తుతం

నీటిమట్టం	: 1613.39అడుగులు
ఇన్‌ఫ్లో	: 0 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 6350 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 42.161 టీఎంసీలు

గత ఏడాది

నీటిమట్టం	: 1587.88అడుగులు
ఇన్‌ఫ్లో	: -79 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 0 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 8.346 టీఎంసీలు





Praja Sankalpa Yaatra



అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..


అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..


బాదంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు





అలుపెరుగని అడుగులు

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం


జగనన్నను కలసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం


అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశిరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్

జననేతను చూడాలని..



వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.

దేశయ్య సంతోషం!



‘‘నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ..’’ అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.

పరిహారం ఇవ్వలేదన్నా



‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారిపల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.